క్లుప్తంగా

రేపు కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష

నిడమనూరు : సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 10వ తేదీ సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష చేస్తున్నట్లు తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జీ అంజయ్య, కేఎస్ఎన్ రాజు శనివారం తెలిపారు. ఒకటో తేదీన పెన్షన్ చెల్లించాలని, పెన్షదారులకు ప్రత్యేక డైరెక్టరేట్‌ను నియమించాలని, నగదు లేకుండా ఈహెచ్ఎస్ కార్డుపై వైద్య సేవలు అందించాలని వివిధ డిమాండ్లను నెరవేర్చాలన్నారు. జిల్లా నుంచి రిటైర్డ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు.

మిర్యాలగూడలో అన్ని రైళ్లు ఆపాలి

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో గతంలో మాదిరిగానే అని రైళ్లను నిలుపుదల చేయాలని కోరుతూ శనివారం మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌కు వచ్చిన గుంటూరు రైల్వే డివిజన్ అధికారులకు బీజేపీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నేత సాధినేని శ్రీనివాస్‌రావు, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బానావత్ రతన్‌సింగ్, పట్టణ అధ్యక్షుడు దొండపాటి వెంకట్‌రెడ్డిలు మాట్లాడారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీజేపీ నాయకులు చిలుకూరి శ్యాం, చిల్లంచర్ల పాండు, రవికుమార్, పులి విద్యాసాగర్, ప్రసాద్, మహేష్, బాషా, జానకిరాంరెడ్డి పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రిలో రక్తదాన శిబిరం


రక్తదానం చేస్తున్న యువకుడు

నాగార్జునసాగర్ : స్థానిక ప్రభుత్వ కమలానెహ్రూ ఏరియా ఆస్పత్రిలో శనివారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. యువకులు స్వయంగా వచ్చి 16యూనిట్ల రక్తాన్ని ఇచ్చివెళ్లినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇక్కడే రక్త నిల్వ కేంద్రంలో నిల్వ ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంకీర్తన, రాజు, వీరబాబు, మధు, నవనీత, దుర్గయ్య, సరిత పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించాలి


క్రికెట్ కిట్లను పంపిణీ చేస్తున్న గోపాల్

దేవరకొండ : దేవరకొండ ప్రాంతానికి చెందిన విద్యార్థులు, యువత రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించాలని బీఆర్ఎస్ దేవరకొండ మండల ఉపాధ్యక్షుడు బొడ్డు గోపాల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని తాటికోల్ గ్రామంలో విద్యార్థులకు రూ.16వేలు విలువైన రెండు క్రికెట్ కిట్లను ఆయన అందజేసి మాట్లాడారు. యువత చదువుతో పాటు క్రీడల్లో సైతం రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలు మానసికోల్లాసానికి ఎంతగానో దోహదపడుతాయన్నారు. క్రీడాకారులకు ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాదు రామకృష్ణ, రాములు, సయ్యద్, ఫెరోజ్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బీఎల్ఆర్ పరామర్శ


జోజి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న బీఎల్ఆర్

వేములపల్లి : మండలంలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెరుమాళ్ల జోజి మృతిచెందాడు. శనివారం విషయం తెలుసుకున్న మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీఎల్ఆర్ జోజి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్జున్, మండల పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, ఎంపీటీసీ పల్లా వీరయ్య, చొక్కయ్యగౌడ్, పెరుమాళ్ల నగేష్, తంగెళ్ల సత్తిరెడ్డి, కృపయ్య, ప్రవీణ్, రేగట్టి రవీందర్‌రెడ్డి, కొమ్ము వెంకన్న, బొంగర్ల వినోద్, గోపయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

త్రిపురారం : వేసవి కాలంలో ప్రజలు, బాటసారుల దాహాన్ని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య అన్నారు. శనివారం మండలంలోని పెద్దదేవుల పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఐకేపీ కేంద్రంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యాక్షుడు కూరపాటి సైదులు ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గంగుల సూరయ్య, అంబటి కృష్ణ, దుర్గయ్య, కొండరమేష్ పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణకు మరో చాన్స్

- నందికొండలో ప్రభుత్వ స్థలాల్లో నివాసితులకు అవకాశం
- దరఖాస్తు చేసుకోవాలని జీఓ జారీ చేసిన ప్రభుత్వం
- మీ సేవ కేంద్రాల్లో ఓపెన్ అయిన పోర్టల్


హిల్‌కాలనీ వ్యూ

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. జీఓ 58, 59 ప్రకారం క్రమబద్ధీకరణకు ఏప్రిల్ 1నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇచ్చింది. ఈ మేరకు గత నెల 17న ప్రభుత్వం జీఓ 29ని జారీ చేసింది. గతంలో 2014 జూన్ 2 వరకు కటాఫ్ తేదీ ఉండగా తాజాగా ఇచ్చిన జీఓ ప్రకారం 2020 జూన్ 2 వరకు కటాఫ్ తేదీగా నిర్ణయించారు. ఈ తేదీ వరకు ఉన్న ఆధారాలతో భూములు క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశమున్నట్లు జీఓ నంబర్ 29లో పేర్కొన్నారు.

గతంలో నిరాకరణకు గురైన వారంతా దరఖాస్తు చేసుకోవచ్చు

గతంలో ఎన్నెస్పీ అధికారుల (అలాట్‌మెంట్) అంగీకారంతో నివాసితులుగా ఉన్నవారు మాత్రమే దరఖాస్తులు చేసుకున్నారు. 1,468మంది దరఖాస్తు చేసుకోగా కేవలం 576ఇళ్లకు మాత్రమే డిమాండ్ నోటీసులు పంపారు. డిమాండ్ నోటీసులో పేర్కొన్న నగదును చలానా రూపేనా పూర్తిగా చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నవారు 545మంది మాత్రమే ఉన్నారు. డిమాండ్ నోటీసులు వచ్చిన వారు ఇప్పటికైనా చలానా రూపేనా నగదు చెల్లించే అవకాశమున్నట్లు రెవెన్యూ అధికారులు అంటున్నారు. ఇంకా 837మంది దరఖాస్తులు నిరాకరణకు గురయ్యాయి. వీరంతా ఈ గడువులోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. అలాగే అలాట్‌మెంట్ ఆర్డర్లు లేనివారు చాలామంది ఉన్నారు. ఇచ్చిన గడువు తర్వాత అలాట్‌మెంట్ ఉన్న వారు సుమారుగా 200మంది ఉండి ఉంటారు. వీరందరికీ దరఖాస్తులు చేసుకునేందుకు అధికారులు అవకాశం కల్పించాల్సి ఉంది.

లోయర్ టైపు, ప్రైవేట్ ఇళ్లవారు కూడా..

గతంలో రెండు దఫాలుగా 3,837 లోయర్ టైపు ఇళ్లలో అద్దె చెల్లించకుండా ఉండేందుకు ధ్రువీకరణ పత్రం ఇచ్చారు. అమ్ముట, కొనుట కూడదని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం విక్రయాలకు అవకాశమివ్వడంతో పాటు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నందున ప్రతిఒక్కరూ దరఖాస్తు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. అలాగే సుమారుగా 3,500లకు పైచిలుకు స్థలాలను ఆక్రమించి ఇళ్లు నిర్మించుకున్న వారున్నారు. వారంతా కూడా దరఖాస్తు చేసుకుని ప్రభుత్వం ఇచ్చిన కటాఫ్ తేదీ ప్రకారం ఆధారాలు చూపాల్సి ఉంది.

హద్దులు, విస్తీర్ణం కచ్చితంగా పేర్కొనాలి



నందికొండలో ప్రభుత్వం ఇస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు నివాసితులంతా దరఖాస్తు చేసుకోవాలి. మీసేవ కేంద్రాల్లో పోర్టర్ ఓపెన్ చేసి ఉంది. దరఖాస్తులో కచ్చితంగా నాలుగు దిక్కుల హద్దులు పేర్కొనడంతో పాటు విస్తీర్ణం ఎంతో రాయాలి. ఎలాంటి దోషాలు లేకుండా దరఖాస్తులు నింపాలి.

– సైదులు గౌడ్, తహసీల్దార్, పెద్దవూర

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్


పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే

దేవరకొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. శనివారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొండమల్లేపల్లికి చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతిపక్ష పార్టీలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దస్రునాయక్, నాయకులు పస్నూరి యుగేందర్‌రెడ్డి, కేసాని లింగారెడ్డి, మేకల శ్రీనివాస్‌యాదవ్, వస్కు ల కాశయ్య, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, శ్రవణ్ పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలిరావాలి

చింతపల్లి : ఈనెల 15న చింతపల్లి మండల కేంద్రంలో నిర్వహించనున్న మండల ఆత్మీయ సమ్మేళనానికి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని సాయి సుమంగళి గార్డెన్స్‌లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, నట్వ గిరిధర్, గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గోపిడి కిష్టారెడ్డి, ఉజ్జిని నరేందర్‌రావు, ఎల్లంకి అశోక్, ఉజ్జిని కిషన్‌రావు, వింజమూరు రవి, ఆదిరాల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా పథకాలు

- శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి


చెక్కులు అందజేస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

మిర్యాలగూడ : ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కారాల్యంలో పట్టణ వ్యాప్తంగా 31మందికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన ఎమ్మెల్యే భాస్కర్‌రావుతో కలిసి ఆయన లబ్ధిదారులకు అందచేసి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, నాయకులు షేక్ జావిద్, బంటు రమేష్, మలగం రమేష్, వంగాల నిరంజన్‌రెడ్డి, అమృతం సత్యం, పూనాటి లక్ష్మీనారాయణ, యూసుఫ్, ఆంగోతు హాతీరాం నాయక్, ఫహీమొద్దిన్, షెహనాజ్ బేగం, కుప్పాల సుబ్బారావు, తిరుమలగిరి వజ్రం, పశ్యా శ్రీనివాస్‌రెడ్డి, ఎండి.ఖాదర్, బొడ్డు నందకిశోర్, యాదవ్, దారగాని వెంకటేశ్వర్లు, వడ్డెపల్లి శ్రీనివాస్, కందుల నాగిరెడ్డి పాల్గొన్నారు.

పాలక మండలికి సన్మానం

మిర్యాలగూడ టౌన్ : దామరచర్ల గంగా భవాని గొర్రెల పెంపకందారుల సహకార సంఘం(యాదవ సంఘం) నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఏకగ్రీవంగా ఎన్నికైన ఆ సంఘం అధ్యక్షులు జీడయ్యయాదవ్‌తో పాటు సభ్యులందరికీ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావులు స్థానిక క్యాంపు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వీరకోటిరెడ్డి, నాయకులు కోటిరెడ్డి, ఎండీ యూసూఫ్, జెడ్పీటీసీ లలిత హాతిరాంనాయక్, దామరచర్ల ఎంపీటీసీలు సైదిరెడ్డి, సత్యనారాయణ, యాదవ సంఘం ఉపాధ్యక్షులు మల్లయ్య, కార్యదర్శి సోమయ్య, శివయ్య, రామయ్య, ఎల్లమ్మ, సైదమ్మ పాల్గొన్నారు.

వైద్యుడికి నివాళి

మిర్యాలగూడ అర్బన్ : ఖమ్మం పట్టణంలోని సంకల్ప మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఛైర్మన్ మిర్యాలగూడ మండలం గోగువారిగూడం గ్రామానికి చెందిన డాక్టర్ బండ్ల విరేశ్వర్(41) కొన్ని రోజులుగా అనారోగ్యంతో హైదబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆగ్రోస్ రాష్ట్ర ఛైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి లతో కలిసి గోగువారిగూడం లో డాక్టర్ విరేశ్వర్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్, గ్రామ సర్పంచ్ దామలురి రంగారావు, నాయకులు బండ్ల మట్టయ్య, రవీందర్‌నాయక్, వేణుగోపాల్‌రావు,. రమేష్‌బాబు పాల్గొన్నారు.

మోదీ పాలనలో తెలంగాణకు అధిక నిధులు

త్రిపురారం : ప్రధాని మోదీ పాలనలో తెలంగాణకు అధిక నిధులు కేటాయిస్తూ అభివృద్ధి చేస్తున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు నర్సింగ్ యాదగిరి అన్నారు. శనివారం ప్రధాని మోదీ హైదరాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనకు వచ్చిన సందర్భంగాపరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న బహిరంగ సభకు త్రిపురారం మండల బీజేపీ నాయకులు తరలివెళ్లారు. ఈక్రమంలో ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో దామెర సంతోష్, గండికోట గోపి, వెంకన్న పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ కేంద్రాలను ప్రారంభించాలి


ధాన్యాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి

మాడుగులపల్లి : ప్రభుత్వం ఐకేపీ కేంద్రాలను త్వరగా ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేయాలని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఐకేపీ కేంద్రం ఏర్పాటు చేయనున్న స్థలంలో ధాన్యం రాశులను జెడ్పీటీసీ పుల్లెంల సైదులుతో కలిసి శనివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. మండలవ్యాప్తంగా 60శాతానికిపైగా కోతలు పూర్తయినా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. వర్షాలు కురిస్తే అన్నదాతలు నష్టపోయే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేశారు. మండుటెండలో రైతులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వంలో చలనం లేకపోవడం దారుణమని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరుతోపాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కొనుగోలు చేసే వరకు రైతు పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాధామాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కాంతారెడ్డి, వేములపల్లి ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు కొమ్ము వెంకన్న, ఎన్ఎస్‌యూఐ నాయకుడు బొంగర్ల వినోద్, పలు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే నోముల భగత్


బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భగత్

హాలియా : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. త్రిపురారం మండలంలోని చెన్నాయిపాలెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వర్లుతో పాటు మరికొంత మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భగత్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడారు. అనంతరం శీలం వెంకటేశ్వర్లను ఎమ్మెల్యే అభినందించి బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్లు చంద్రారెడ్డి, జవ్వాజి వెంకటేశ్వర్లు, వివిధ మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు నరేందర్, వెంకటేశ్వర్లు, రవినాయక్, నాగయ్య, మాజీ మార్కెట్ ఛైర్మన్ జానయ్య, పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు చెన్నాలు, రభి రాంబాబు, వెంకటాచారి, చంద్రమోహన్, శ్రీనివాస్, చిన బిక్షం, సిద్ధాంతి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నాలుగేళ్లలోనే నందికొండ అభివృద్ధి

నాగార్జునసాగర్ : గడిచిన నలభైఏళ్లలో కానిది నాలుగేళ్లలో నందికొండను అభివృద్ధి చేసి చూయించామని, తెలంగాణ రాకతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ నందికొండ రూపురేకలు మార్చేలా ప్రణాళికలు తయారు చేయించాడని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే భగత్‌కుమార్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నందికొండ అధ్యక్షుడు బత్తుల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వమించిన ఆత్మీయసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. రూ.75కోట్ల వ్యయంతో నాగార్జునసాగర్, నందికొండ మున్సిపాలిటీని అభివృద్ధి చేశామన్నారు. కమలానెహ్రూ ఆస్పత్రిని ఆధునీకరించడంతో పాటు కిడ్నీడయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి అండదండలతో ప్రపంచస్థాయిలో నాగార్జునసాగర్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ఈ సభలో రాష్ట్ర ట్రికార్ ఛైర్మెన్ ఇస్లావత్‌రామచంద్రనాయక్, జెడ్పీ వైస్‌ఛైర్మన్ ఇరిగి పెద్దులు, పెద్దవూర జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, మాజీ అప్కాబ్ ఛైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, హాలియా, నిడమనూరు మార్కెట్‌కమిటీ ఛైర్మన్లు జువ్వాజీ వెంకటేశం, మర్ల చంద్రారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకులు కర్ణబ్రహ్మానందరెడ్డి, సత్యనారాయణరెడ్డి, పెద్దవూర పీఏసీఎస్ ఛైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు గజ్జెల లింగారెడ్డి, పార్టీ కార్యదర్శి భూషరాజుల కృష్ణ, నందికొండ, హాలియా మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్లు కర్ణఅనూషాశరత్‌రెడ్డి, వెంపటిపార్వతమ్మశంకరయ్యలు, వైస్ ఛైర్మన్ బిన్ని, పెద్దవూర మండల పార్టీ అధ్యక్షులు రవినాయక్ పాల్గొన్నారు.

విద్యతోనే ఏదైనా సాధ్యం

హాలియా : కష్టపడి చదువుకుంటే ఏదైనా సాధించవచ్చని నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. పట్టణంలోని భారతీయ సార్వత్రిక విద్యాలయం స్కూల్‌లో శుక్రవారం రాత్రి నిర్వహించిన 4వ వార్షికోత్సవం సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకుంటేనే విజేతలుగా నిలుస్తారన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ చాటిన విద్యార్థు లకు బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించి న సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, ఎంఈఓ బాలునాయక్, బాసిరెడ్డి అక్కిరెడ్డి, యాదాద్రి జిల్లా యూత్, స్పోర్ట్స్ ఆఫీసర్ ధనుంజయ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొనారను.

బీఆర్ఎస్‌లో చేరిక

నాగార్జునసాగర్ : నందికొండ అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీకి చెందిన 50కుటుంబాలు బీఆర్ఎస్ చేరినట్లుగా ఎమ్మెల్యే భగత్‌కుమార్ తెలిపారు. నందికొండలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సభ అనంతరం పలువురికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకులు కర్ణబ్రహ్మానందరెడ్డి, మొద్దుకూరి రాంబాబు, మున్సిపాలిటీ వైస్ ఛైర్మెన్ బిన్ని, కాటు కృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారమే గొర్రెల పంపిణీ



మాట్లాడుతున్న ఎంపీపీ అనుముల పాండమ్మ

త్రిపురారం : మండలంలో దరఖాస్తు చేసుకున్న యాదవులకు రెండో విడత గొర్రెల పంపిణీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమలు జరుగుతుందని, అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పంపిణీ చేపట్టాలని ఎంపీపీ అనుముల పాండమ్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గొర్రెల పంపిణీపై ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సంఘాల సభ్యులు, అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అనంతరం మండల పశువైద్యాధికారి డాక్టర్ శశికళ మాట్లాడుతూ.. అర్హులైన వారు దరఖాస్తు ఫారంతో పాటు ఇతర ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు దారురుడు మరణిస్తే తదనంతరం గొర్రెలు పొందే విధంగా నామినికి వివరాలు సైతం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అలివేలు మంగమ్మ, తహసీల్దార్ కేసీ ప్రమీల, ఎంపీపీ గౌరవ సలహదారు అనుముల శ్రీనివాస రెడ్డి, ఎంపీఓ బిక్షం రాజ్ పలు యాదవ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

టీపీఎఫ్ ఆవిర్భావ సభకు తరలిరావాలి

మిర్యాలగూడ టౌన్ : హైదరాబాద్‌లో ఈనెల 11న సామాజిక న్యాయం, ప్రజా స్వామ్యం అనే నినాదంతో ఏర్పాటు అయ్యే 'తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్' (టీపీఎఫ్) ఆవిర్భావ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఇంటి నుంచి తరలిరావాలని బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వజ్జగిరి అంజయ్య పిలుపు నిచ్చారు. శనివారం స్థానికంగా సుందర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ ఈ అవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాస్, మిర్యాలగూడ ఇంచార్జీ నీలకంఠంనాయక్, పట్టణ అధ్యక్షులు మోసిన్ అలీ, సయ్యద్ ఫారూఖ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పూలే జయంతి సభ పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నిడమనూరు : ఈనెల 11న హాలియాలో నిర్వహించే మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సభను విజయవంతం చేయాలని కోరుతూ దానికి సంబంధించిన పోస్టర్ ను శనివారం బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు అన్నెబోయిన కొండల్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఆయన వెంట బీసీ యువజన సంఘం నాయకుడు నాగరాజు, మర్రి కృష్ణంరాజు, కొల్లి గణేష్, మహేష్, తెలకపల్లి సందీప్ తదితరులున్నారు.

సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం


మాట్లాడుతున్న బాబురావు నాయక్

హాలియా : సాగర్ ఉపఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ గిరిజనులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని, ఈ ప్రాంత గిరిజనులు సీఎం కేసీఆర్‌కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని అఖిల భారత బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ బాబురావు నాయక్ అన్నారు. బంజారా భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.2కోట్ల నిధులను మంజూరు చేయడంపై గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కేతావత్ బిక్షనాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హాలియా పట్టణంలో బంజార భవన నిర్మాణానికి ఎకరం స్థలం ఇవ్వడంతో పాటు భవనానికి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 2కోట్లు మంజూరు చేయడంతో పాటు స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్ స్పెషల్ డెవలప్‌మెంట్ కింద మరో రూ. 1 కోటి రూపాయలు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. గిరిజన భవనానికి ఎకరం స్థలంతో పాటు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేసిన రాష్ట్ర గిరిజనశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్, ట్రికార్ ఛైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బిక్షానాయక్, రవినాయక్, సక్రు నాయక్, నాయకులు పాండునాయక్, మోతీలాల్ నాయక్, శివాజీ నాయక్, చంద్రమౌళి నాయక్, సుశీల్‌నాయక్, హనుమంతు నాయక్, కిషన్ నాయక్, దత్తునాయక్, రవినాయక్, బాలునాయక్, సీతారాం నాయక్, హాతిరాం నాయక్, రతన్ నాయక్, బద్దు నాయక్ పాల్గొన్నారు.

వాగ్దానాలను అమలు చేయాలని ఆందోళన


నల్లజెండాతో నిరసన తెలుపుతున్న నాయకులు

దేవరకొండ : తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన వాగ్దానాలను కేంద్రం అమలు చేయాలంటూ సీపీఎం దేవరకొండ మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య డిమాండ్ చేశారు. శనివారం ప్రధాని నరేంద్రమోదీ హైదరాబాద్ రాకను నిరసిస్తూ పట్టణంలోని ప్రధాన రహదారిపై సీపీఎం ఆధ్వర్యంలో నల్లజెండాతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజిలి లింగయ్య, ఎండీ రహీం, నల్ల శ్రీను, బుడిగ వెంకటేష్, ఆంజనేయులు, నర్సింహ, రామస్వామి, ఏసోబు పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ రాష్ట్ర పర్యటనకు నిరసనగా సీపీఐ నాయకులు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎండీ. సయ్యద్, నాయకులు వలపట్ల వెంకన్న, అస్గర్, శ్రీనివాసరాజు, శ్రీను, తిరుపతయ్య, జానయ్య, కృష్ణ, రాము పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల తనిఖీ


మిర్యాలగూడ : పరీక్ష కేంద్రం ఆవరణలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

మిర్యాలగూడ : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, లిటిల్ ఫ్లవర్ పాఠశాలల్లో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షా కేంద్రాలను శనివారం జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పరీక్ష కేంద్రంలోకి ఎవరికి కూడా సెల్ ఫోన్ అనుమతి లేదని, పరీక్షల పర్యవేక్షణ అధికారులు ఎప్పటికప్పుడు పరీక్షల నిర్వహణను పరిశీలిస్తుండాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట ముఖ్య పర్యవేక్షణ అధికారులు శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, ఇంతియాజ్ పాల్గొన్నారు.

దేవరకొండ : పట్టణంలోని పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని శనివారం డీఈఓ భిక్షపతి తనిఖీ చేశారు. మండల పరిధిలోని మోడల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి పలు సూచనలిచ్చారు. ఆయన వెంట దేవరకొండ ఎంఈఓ మాత్యనాయక్ తెలిపారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని పదో తరగతి పరీక్ష కేంద్రాలను శనివారం దేవరకొండ డీఎస్పీ నాగేశ్వర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. డీఎస్పీ వెంట తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ వీరబాబు ఉన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


పెద్దవూరలో నాటి ఉపాధ్యాయులతో విద్యార్థులు

పెద్దవూర : మండల కేంద్రంలోని శాంతినికేతన్ గురుకుల పాఠశాలలో 2003–04 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు శనివారం పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఒకేచోట కలిసి తాము చదువుకున్న తరగతి గదులను, పాఠశాలను తిరుగుతూ తమ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. నాడు తమకు విద్యా బోధన చేసిన నాటి హెచ్‌ఎం షేక్ అబ్బాస్, ఉపాధ్యాయులు ఆంజనేయులు, బి.సత్యం, విజయారెడ్డి, శ్యాంసుందర్, షర్ఫుద్దీన్, పాపిరెడ్డి, రమేష్, కృష్ణయ్య, శ్రీనివాస్‌రెడ్డిలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అంజిరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, కాసర్ల శంకర్, సల్ల సైదులు, రవిగౌడ్, శ్రీరాములు, సతీష్, తులసీరాం పాల్గొన్నారు.